# వార్వా నివాస్ కమిటీ సమావేశం 20.06.2023

## Homage to Sri KV Ramana Murty

1. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఆస్తి విలువలను భారీగా పెంచింది. ఈ పెంపుదల అమ్మకాలు కొనుగోల్లకే పరిమితం కాదు. దీని వలన ఆస్తిపన్ను కూడా భారీగా పెరుగు తున్నది.
   ఏప్రిల్ 2021 నుండి ఇంటి పన్నును ఆస్తి పన్నుగా మార్చారు. భారీగా పెంచుతున్నారు. ఏప్రిల్ 2021 నుండి 15% పెంచారు. అంటే 01.04.2021 కి ముందు రూ.100/- లు గా ఉన్న ఇంటి పన్ను 01.04.2021 నుండి రూ.115/- లుగా అయింది. ఏప్రిల్ 2022 నుండి మరో 15% పెంచారు. అంటే 01.04.2021 కి ముందు రూ. 100/- లు గా ఉన్న ఇంటి పన్ను 01.04.2022 నాటికి ఆస్తి పన్నుగా రూ.132/- లకు పెరిగింది. ఈ ఏప్రిల్ 2023 నుండి మరో 15% పెంచారు. అంటే 01.04.2021కి ముందు రూ100 లుగా ఉన్న ఇంటి పన్ను 01.04.2023 నుండి ఆస్తిపన్నుగా రూ.152 లు అయింది. అంటే 52% పెరిగినట్లు లెఖ్ఖ. కొంత మందికి ఈ 15% పెంపుదల వాళ్ళ ఆస్తి విలువ పై వేసే పన్ను స్థాయికి చేరింది. దీనికి తోడు ఆస్తి విలువ పెంపుదల వల్ల ఆస్తి పన్ను భారీగా పెరుగుతున్నది. ఒక పక్క హైకోర్టులో ఆస్తిపన్ను పై కేసు పెండింగ్ లో ఉండగా ఇలా పన్నులు పెంచి ప్రజలపై రుద్దడం అన్యాయం.
2. చెత్త సేకరణ ఛార్జీలు నెలకు రూ.120/- లు చెల్లించాలని ఇటీవల ప్రజల పై వత్తిడి చేస్తున్నారు. హైకోర్టులో ఆస్తిపన్ను తో పాటు చెత్త సేకరణ యూజర్ చార్జీల పై కూడా కేసు పెండింగ్ లో ఉంది. అంతే కాక గత ఏడాది ఆగష్టు నెలలో చెత్త సేకరణ చార్జీలు 5 కేటగిరీలుగా మార్చి తగ్గిస్తూ GVMC కౌన్సిల్ నిర్ణయించింది. పెండింగ్ లో వున్న కోర్ట్ కేసు ను గాని, 5 కేటగిరీలుగా మార్చి కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని గాని పట్టించుకోకుండా ఇలా ప్రజల పై వత్తిడి చెయ్యడం మరీ అన్యాయం. నగరంలో గతుకుల కూడిన రోడ్లు, దుర్గంధం తో కూడి మురికి కూపాలుగా కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. వాటి శుభ్రత కంటే చెత్త సేకరణ చార్జీలు వసూలు చెయ్యడం పైన మరియు స్వచ్ఛ సర్వేక్షన్ లో రాంక్ పొందడానికే GVMC ఎక్కువగా దృష్టిపెడుతున్నది.
3. ఇళ్ళకు నీటి మీటర్లు బిగించి నీటి చార్జీలు బాగా పెంచారు. టోల్ ఛార్జీలు భారీగా పెంచారు. రైతు బజార్ల వద్ద పార్కింగ్ ఫీజులు, పార్కుల్లో ప్రవేశ రుసుములను పెంచారు. కైలాసగిరి చుట్టూ హెల్త్ ఎరీనా నిర్మించి, అందులో వాకింగ్ చేసే వారికి ప్రవేశ రుసుము విధించారు. పోర్టు స్టేడియం తదితర ప్రదేశాలను ప్రజల నుండి దూరం చేసి, కమర్షియల్ కాంప్లెక్స్ ల కోసం లీజుకి ఇస్తున్నారు.
4. మనం చెల్లిస్తున్న పన్నులతో నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనా (MVP కాలనీ) ను ప్రైవేటు వారికీ లీజుకి ఇచ్చారు. వాడు భారీ చార్జీలు ఫిక్స్ చెయ్యడం వల్ల సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నది. ఇలా ప్రజల సొమ్ము ప్రైవేటు వారి పరమవుతున్నది.

5. నగర ప్రజలు ఈ పన్నులు, ఛార్జీల పోటులు భరించలేక చతికిల పడుతున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు ఈ భారాలకు అదనంగా విద్యుత్ ట్రూ అప్ . ఏప్రిల్ నెల కరెంటు బిల్ చూసి చాలా మందికి మతి పోయింది. వసూలు చెయ్యబోతున్నారు. విద్యుత్ చార్జీలలో 2, 3 రకాల ట్రూ అప్ చార్జీలు, ఒక ఫిక్స్డ్ ఛార్జ్---- ఇలా అన్నీ కలిపి మనం కాల్చిన విద్యుత్ యూనిట్ల కంటే ఎగస్ట్రాలే ఎక్కువ వసూలు చేస్తున్నారు. చేసి ఎడాపెడా వాయించేస్తున్నారు.
6. సిటీలో అపార్ట్మెంట్లు, కాలనీ రెసిడెంట్లు ఎక్కువగా వుండే ప్రాంతాలలో సిటీ బస్సు రూట్లను రద్దు చేశారు.
7. పెద్ద పెద్ద బిల్డర్ల నిర్మాణాల కోసం ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేసి బాంబు ప్రేలుళ్ళ కు కూడా అనుమతులు మంజూరు చేస్తున్నారు.
8. ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి కొన్ని ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉంది.








వార్వా
నివాస్
శ్రీ కె.వి. రమణమూర్తి అమర్‌రహే


VARWA
వార్వా
వార్వా - నివాస్ నాయకులు
శ్రీ కె.వి. రమణమూర్తి అమర్‌రహే




నివాస్